# మేరీ బ్లూ



**- అమలాపురపు వెంకట సుబ్బలక్ష్మి**

మానస గంగోత్రి క్యాంపసులో రీజినల్ కాలేజీ హాస్టల్. మైసూరు సిటీనుండి, విసిరి వేయబడినట్లుగా ఉన్న సెంట్రల్ కాలేజీ అది.

అన్ని హాస్టల్ బిల్డింగ్‌లలోకి సర్వాంగ సుందరంగా, అధునాతనంగా కట్టబడి, అన్ని సౌకర్యాలతో అలరారు తోంది వుమెన్స్ హాస్టల్ "కావేరి" ఆ పెద్ద బిల్డింగు మధ్యలో వార్డెన్ రూమ్. దాని వెనుకగా స్టోర్ రూమ్స్. వాటిని, వెన్నంటి వెనుకగా పెద్ద డైనింగ్ హాల్, కిచెను ఉన్నాయి.

వార్డెన్ రూమ్‌కిరు ప్రక్కలా, బారులు తీరి, రెండు వరుసలలో ఒక్కొక్క వరుస ఏభై చొప్పున, మొత్తం రెండు వందల సింగిల్ రూమ్స్. మూడు బ్లాకుల్లో బి.యిడి. స్టూడెంట్స్ ఉంటే, ఒక బ్లాకులో మాత్రం పి.జి. స్టూడెంట్సు ఉంటున్నారు.

అక్కడకు డిగ్రీ అయాక, ఒక సంవత్సరం బి.యిడి. కోర్సు, నాలుగేళ్ళ బి.యస్.సి బి ఇడి కోర్సులు చదవటానికి, ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి, స్టూడెంట్స్ వస్తారు.

పిల్లలంతా, ఇంగ్లీషులోనే మాట్లాడుకుంటారు. నాలుగు రాష్ట్రాలనుంచి, స్టూడెంట్సు రావటం వల్ల, కాస్మోపో లిటన్‌గా ఉంటుంది వాతావరణం. జట్లు జట్లుగా, గ్రూపులు, గ్రూపులుగా, మాట్లాడే భాషని బట్టి, గుమిగూడతారు ఒక్కొక్కసారి, అక్కడి పిల్లలు. అయినా, అందరూ ఎంతో కలివిడిగా, కలిసిపోయి రోజులు, హాయిగా గడిపేస్తుంటారు.

కలిసి ఉన్నా ఆ కొద్ది నెలల్లోనే ఎన్నో అనుభూతుల్ని కలబోసుకుంటారు. ఎన్నో మరువలేని సంఘటనలను నెమరువేసుకుంటారు. వాటిల్లో భాగంగా, ఇప్పటికీ నేను మరువలేని 'సైకిక్ కేస్'- మెరీ బ్లూ.

* * *

ఎక్కడ చూచినా, ఏనోట విన్నా సెన్సేషనల్‌గా చెప్పుకుంటున్నారు. అతిచమత్కారంగా మాయమవుతున్న వస్తువుల గురించి. ఎంత ప్రయత్నించినా, ఆ దొంగ మాత్రం, బయట పడటంలేదు. హాస్టల్‌లో వస్తువులు పోవటం ఆగలేదు.

రీడింగ్ రూమ్‌లో కూర్చొని, మాగజీన్ తిరగేస్తున్న నాకు, ప్రక్కనుంచి మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి......

రేణూ, వాణీ మంచి స్నేహితులు!

"వాణీ! నా పెన్ పోయిందే"! విచారంగా ముఖం పెట్టింది రేణు.

"ఎక్కడ పెట్టావో! మళ్ళీ ఒకసారి రూమంతా వెతక లేకపోయావా?" సలహా ఇచ్చింది వాణి.

"నిన్నటి నుంచే కనిపించటంలేదు! నిన్న ఎక్కడో పెట్టి ఉంటానులే అనుకున్నాను! ఈరోజు, గదంతా తిరిగ్గా గాలించాను! ఎక్కడా కనిపించలేదు!" పోయిందని తీర్మానించుకుంది రేణు.

"నీకు మరీ అజాగ్రత్తలే! కాలేజీకి, హాస్టల్‌కి మధ్య దారిలోనయినా జారవిడువగల జాగ్రత్తమంతురాలివిలే నువ్వు!" స్నేహితురాలి కేర్‌లెస్‌నెస్‌ని ఎత్తిపొడిచింది వాణి.

"లేదు వాణీ! నిన్న ప్రొద్దున ఉంది! ఎసైన్‌మెంట్ పూర్తి చేసి, ఫైల్ ప్రక్కన పెట్టాను! నాకు బాగా గుర్తు! జస్ట్ కాలేజీకి వెళ్ళేముందు చూశాను. కనిపించలేదు! చెయ్యి విరగొట్టినట్లుంది వాణీ!"

"అయితే ఏమయినట్లు? నిమిషాల మీద, నీ పెన్ను కోసం, ఎవరైనా ఆకాశం మీద నుంచి, ఊడిపడి పెన్ను పట్టుకు ఉడాయించారా? ఆశ్చర్యంగా ఉంది!" అంది వాణి.

"ఏమో అర్థం కావటంలేదే! ఆ పెన్నంటే నాకు ప్రాణం. నీకు తెలుసుకదా! గత నాలుగేళ్ళుగా, అతి భద్రంగా వాడుకుంటున్నాను దాన్ని! పోయిన వస్తువు విలువకంటె, దాన్ని ఎంతో ప్రేమగా నాకు, ప్రెజంట్ చేసిన, మామయ్యకు, గుర్తుగా నాదగ్గరుంది అది!" రేణు కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

"ఛ! ఊరుకో! ఏమిటది? అదృష్టముంటే అదే దొరుకుతుందిలే!" స్నేహితురాల్ని ఓదార్చింది వాణి.

"దొరుకుతుందని నమ్మకం నాకు లేదు!" నిట్టూర్చింది రేణు.

వాళ్ళ మధ్య సంభాషణ మూడవ వ్యక్తి వైపు మళ్ళింది-

"నాలుగు రోజుల క్రిందట వల్సమ్మ వాచీ పోయిందట! నీకు తెలుసా?"

"ఎక్కడపోయింది?" కుతూహలంగా అడిగింది రేణు.

"స్నానానికి వెళ్ళేముందు, చేతివాచీ తీసి, అలమారులో అద్దం ప్రక్కన పెట్టిందట! బాత్‌రూమ్‌కి వెళ్ళి, స్నానం ముగించి వచ్చి చూచేటప్పటికి వాచీ గోవిందా!" వివరించింది వాణి.

"పాపం! క్రొత్త వాచీ! చక్కటి మోడల్ అని మనమంతా ఎగబడి చూశాం! ముచ్చటపడి, స్కాలర్ షిప్ డబ్బుతో కొనుక్కున్నానని, సంతోషంగా చూపించింది, వారం రోజుల క్రిందట నాకు. అందుకనే, కాబోలు మొన్న చాలా దిగులుగా కనిపించింది.

లైబ్రరీలో"! వాపోయింది రేణు.

"ఈ మధ్య గీత డైరీ మాయమయిందట! తన ఫ్రెండ్ 'రూతూ' బర్త్‌డే బహుమతిగా ఇద్దామని, కొనుక్కొచ్చి డ్రాయరు మీద పెట్టిందట! లంచ్ తీసుకొని, డైనింగ్ హాల్ నుంచి, వచ్చి చూచేసరికి, డ్రాయరు మీద డైరీ లేదట! ఎక్కడైనా, పెట్టానేమో!నని పిచ్చి దానిలా గదంతా వెతికింది!"

"అలా, చిటికెల్లో వస్తువులు మాయమైతే బాధగా ఉండదా ఏమిటి? పెన్ను పోతేనే, నాకింత బాధగా ఉంది. వాచీలాంటి విలువైన వస్తువులుపోతే ఇంకెంత బాధగా ఉంటుంది చెప్పు!" నిజాయితీగా అంది రేణు.

"డౌన్‌ఫ్లోర్‌లో ఏడవ నెంబరు గదిలో దిబ్బగా పొట్టిగా ఉంటుంది చూడు! ఆ అమ్మాయి పెట్టెలో పెట్టిన డబ్బు మాయమయిందట. పాపం! ఫీజు కట్టటానికి, ఇంటి దగ్గరనుంచి డబ్బు తెప్పించుకొని పెట్టెలో పెట్టిందట! మర్నాడు, ఉదయాన్నే, ఫీజు కట్టేందుకు, పెట్టెలో డబ్బు కోసం, వెతికే సరికి కనిపించలేదట. ఫీజు కట్టటానికి డబ్బులేదు. నలుగురు కలిసి తలో కాస్త అప్పిస్తే ఫీజు కట్టింది!" వివరించింది వాణి.

"నీవు డబ్బు పోయిందానికే ఆశ్చర్యపోతున్నావ్! మా ప్రక్క రూం వీణారాణి కొత్త చీరపోలేదా ఏమిటీ? ఆ దొంగలకు, వస్తు విచక్షణ బొత్తిగా ఉన్నట్లు లేదు!" వ్యంగ్యంగా అంది రేణు.

"అదైతే కొత్త చీర! పోయిందంటే కాస్త అర్థముంది! ఆ మధ్య టెర్రెను మీద ఆరేసిన, నా పాత చీర సంగతి ఏమిటి చెప్పు? పాత చీరకు కూడా గతిలేని దొంగలా ఉన్నాడు? అనుకోవటానికి, చెప్పుకోవటానికి కూడా సిగ్గు వేస్తోంది!" గొణిగింది వాణి.

"మరీ ఘోరంగా తయారయిందిలే ఈ హాస్టల్ బ్రతుకు! వస్తువులకి భద్రతలేదు. ఇలా పెట్టిన వస్తువులు, అలా కాళ్ళొచ్చి మాయమవుతున్నాయ్!" విసుగ్గా అంది రేణు.

"ఎవరని అడుగుతాం! ఎవరు తీశారని చెప్పగలం? వార్డెన్‌కి రిపోర్టు చేసినా, పాపం ఆవిడ మాత్రం ఏం చేస్తుంది? జాగ్రత్తగా ఉండమని చెప్తుంది! ఎంతని గదులు తాళాలు పెట్టుకుంటూ, బంధించుకు కూర్చుంటాం? దేనికయినా అర్థముండాలి! ఫ్రీగా గది వదిలి, వరండాలోకి వెళ్ళాలన్నా భయంగా ఉంటోంది!" పరిస్థితిని తట్టుకోలేనట్లున్నాయి వాణి మాటలు.

"రెండు వారాల క్రితం గీతారావ్, గొలుసుపోయిన సంగతి మనందరికీ తెలుసు! ఆ. అమ్మాయి, ఆ బెంగతోనే, సరిగ్గా చదవలేకపోవటం వల్ల, పరీక్షలు కూడా తిన్నగా వ్రాయలేదని బాధపడుతోంది.!"

"మరీ ఘోరం లేవే! తలంటు పోసుకుంటూ, గొలుసు నూనె జిడ్డయి పోతుందని, మెళ్ళోనుంచి తీసి సోపుకేసు మీద పెట్టిందట. స్నానం చేసి రూమ్‌కి వచ్చిందట! వెంటనే, రెండు నిమిషాలయినా, గడవక ముందే గుర్తు వచ్చి, బాత్‌రూమ్‌కి పరుగెత్తి చూసేస రికి, సోప్ కేసు ఉందిగాని, గొలుసులేదట! పిచ్చి పిల్ల. ఎంత ఏడ్చిందో! చిన్నా చితకా వస్తువుకాదు కాదు! బంగారం గొలుసాయె!" సానుభూతిగా అంది రేణు.

"గీతారావ్‌కి మనమేరీ బ్లూ మీద అనుమానంగా ఉందట! జస్ట్ తను బాత్ రూమ్‌నుంచి వస్తుండగా, బ్లూ ఆమెకు ఎదురయిందట! తిరిగి గొలుసు కోసం వెళుతుండగా, బ్లూ బాత్‌రూమ్ నుంచి, వెనక్కి తిరగటం, గీత గమనించిందట! ఆఖరుకి అనుమానం తీరక అడిగిందట కూడాను.

"నీ గొలుసు గురించి నన్ను అడుగుతావేమిటి! ఎవరు తీశారో ఏమిటో! బాత్ రూమ్‌కి చాలా మంది వస్తుంటారు. పనివాళ్ళు ఎంతో మంది తిరుగుతుంటారు. నన్ను అడగటంలో నీ ఉద్దేశ్యమేమిటి? అని దబాయించిందట!" వాణి ఉద్రేకంగా చెప్పింది.

"ఇది మరీ విడ్డూరంగా ఉందిలేవే? మేరీలాంటి పిల్ల దొంగతనం ఎందుకు చేస్తుంది. ఆ అమ్మాయికి లేని నగగాని, కట్టని చీరగాని ఉందా? వాళ్ళు చాలా వెల్ టు డు! ఆ అమ్మాయికేం కర్మ? అది ఎవరి చేతిలో పడిందో? ఎప్పుడూ వస్తువొక చోట ఉంటే, అనుమానం మరొక చోట ఉంటుందిలేవే!"

"అవునులేవే!"

"మనం, కళ్ళతో చూడనప్పుడు ఎవరిని అనుమానించ గలం? ఎవరిని నిందించగలం చెప్పు? కాని గొలుసు



### రచయిత్రి స్వీయ పరిచయం

పూర్తి పేరు:- అమలా పురపు వెంకట సుబ్బలక్ష్మి

వివరాలు:- ఆంధ్రా యూనివర్సిటీలో ఎమ్.ఎ స్సీ (వృక్షశాస్త్రం) మొదటి శ్రేణిలో ఉత్తీర్ణురాలై, మచిలీపట్నంలోని ఎస్.పి.ఎమ్.హెచ్. కళాశాలలో బాటనీ లెక్చరర్‌గా గత *16* సంవత్సరాల నుంచి ఉద్యోగం చేస్తున్నాను. మొక్కలన్నా జంతువులన్నా ఎంతో ఇష్టం. వాస్తవానికి దగ్గరగా ఉన్న కథలు వ్రాయాలన్న ఉత్సాహం.

ఎ.వి.సుబ్బలక్ష్మి

మాయమయిన దగ్గరనుంచీ వార్డెన్ కూడా అందరి మీద ఒక కన్నువేసి ఉంచింది. గమనించావా వాణీ!"

"ఎలాగయినా, దొంగల్ని బయట పెడతానని, మొన్న హాస్టల్ మీటింగ్‌లో అందికదా, మన వార్డెన్ మిస్. చూద్దాం!"

"కానీ వాణీ! ఈ దొంగతనాలు మాత్రం ఎవరో ఒకరే చేస్తున్నారని, నాకనిపిస్తోంది. మొత్తానికి ఎవరోగాని భలే నేర్పరిలా చేస్తోంది!"

"దొంగెవరో బయట పడితే బాగుండుననిపిస్తోంది! మహా ఘటికురాలిలా ఉంది మొత్తానికి?" కుతూహలంగా అంది రేణు.

"స్వీవర్లు ఏమయినా చేస్తున్నారంటావా రేణూ!"

"అబ్బె! వాళ్ళకంత ధైర్యముంటుందంటావా? మనం లేకుండా, మన రూముల్లోకి వాళ్ళు చొరబడరు కదా! మనమున్నప్పుడు, తుడిచి వెళ్ళిపోతారు. మనమేదయినా కరుణించి, పావలా అర్థ ఇచ్చినా, ఏ పాత చీరో పడేస్తే తెగ సంబరపడతారు. ఇక వంటవాళ్ళు, సర్వర్లు మిగిలిన హాస్టల్ వర్కర్లు మన వస్తువుల్ని దొంగలించే అవకాశంలేదులే వాణీ!"

"అందులోను రూమ్స్ తాళాలు బ్రద్దలు గొట్టిగాని, మారు తాళపు చెవుల్తో రూమ్స్ తెరిచిగాని, చేసిన దొంగతనాలు కావివి. దొంగలు మనలోనే ఉన్నారు. నేర్పుగా, డిటెక్టు చేస్తే పట్టటం ఏమంత కష్టంకాదేమో!"

"అవును నీవన్నదీ ఒక రకంగా కరక్టే!"

"ఇంకొక విచిత్రం విన్నావా?"

"ఏమిటట అంతటి విచిత్ర కార్యం వాణీ!"

"మన హాస్టల్ ప్లేట్లు, గ్లాసులు, గరిటెలు కొన్ని. మాయమయ్యాయట!"

"అవును! విన్నాను! ఎవరి పని అయి ఉంటుందంటావ్. రేణూ!"

"హాస్టల్‌లో పనిచేసే పనివాళ్ళే తీసి ఉండాలి! అంతకంటె కంచాలు, గరిటెల కోసం కొత్తవాళ్ళెవరొస్తారు?"

"అవుననుకో! వార్డెన్, హాస్టల్ స్టాఫ్ రూమ్స్‌లోని పెట్టెల్ని సోదా చేయించిందట! ఏ వస్తువూ బయట పడలేదట! అయినా ఇన్నాళ్ళనుంచి లేనిది, ఈనాడు, కొత్తగా వాళ్ళు గ్లాసులకి, ప్లేటులకి కక్కుర్తి పడతారా? ఏమిటో అంతా వింతగా ఉంది!"

"హాస్టల్ నుంచి బయటికి చేరవేసి ఉండొచ్చు కదా!"

"అదెలా సాధ్యం రేణూ! మన ఘూర్ఖాలు వెయ్యి కళ్ళతో కాపలా కాస్తూ ఉంటారుకదా! ఎవరెస్టు శిఖరమంత ఎత్తున్న ఈ కాంపౌండు వాల్, ఎత్తైన ఈ ఇనుప గేటు దాటి, వస్తువులు, బయటకు వెళ్ళే అవకాశ ముందంటావా?"

"ఏం చెప్పగలం? మేడమీద నుంచి బయటకు విసిరి వేయబడొచ్చు! లేదా వస్తువులు గోడలు దూకి ఉండొచ్చు!"

"చాల్లే ఊరుకో! శబ్దం లేకుండా ఏ పళ్ళాలు, గ్లాసులు గోడ దూకుతాయి?"

"ఏమో మరి! నన్నెందుకు నిలదీస్తావ్? ఒక వేళ ఏదైనా అదృశ్య శక్తి అమాంతం, హాస్టల్‌లో వస్తువుల్ని మ్రింగుతోందేమో!"

"అలాగే ఉంది చూస్తుంటే-! ఇన్ని సంభవాల్లో, అసంభవం ఏమీలేదన్నట్లుగా ఉంది!"

"పోనీలేగాని వాణి! పరీక్షలెలా రాశావ్?"

"బాగానే రాశాను. థియరీలో క్లాసు రావొచ్చు. మరి నీ సంగతి?"

"నేనూ, బాగానే రాశానులే ఇంకా ప్రాక్టికల్స్ ఉన్నాయి కదా? థియరీ ఏదో రకంగా రాయొచ్చు. ప్రాక్టికల్స్ అనేసరికి, నా కాళ్ళలో వణుకు పుడుతోంది!"

"భయమెందుకులే! అలా అంటావుగాని, నీ టీచింగ్ బాగానే ఉంటుంది వాణీ! నేను చాలా సార్లు అబ్జర్వ్ చేశాను కదా!"

"నీ వెప్పుడూ అలాగే అంటావు! నా భయం నాది రేణూ!"

"ఏ వస్తువులు పోగొట్టుకోకుండా, ఈవారం రోజులూ గడిపి, ఇళ్ళకు క్షేమంగా చేరితే అంతే చాలు!"

"ఆకలేస్తోంది! పద భోంచేద్దాం!"

డైనింగ్ హాల్ వైపు నడిచారు, వాణీ, రేణూ.

* * *

థియరీ పరీక్షలయిపోయాయి. రెండు మూడు రోజులపాటు ప్రాక్టికల్ పరీక్షలుంటాయి. అవి

అయిపోతే ఇళ్ళకు వెళ్ళిపోవచ్చు. అంతా పేకింగ్ సందట్లో ఉన్నారు. ఇంటికి తిరిగి వయనమయే మూడ్‌లో ఎవరి స్నేహితులతో వాళ్ళు రకరకాల బానలు చేసుకుంటున్నారు.

మధ్యలో ఆదివారం వచ్చింది. హాస్టల్ వార్డెన్ ప్రపోజు చెయ్యటంతో ఊటీ పిక్నిక్ వేసుకున్నారు. హాస్టల్‌లో ఒక్క పిట్ట కూడా లేకుండా అంతా బయలు దేరారు.

బస్సు ఎక్కేముందు, రూమ్‌ల తాళం చెవులన్నీ వార్డెన్‌కి హేండ్ వోవర్ చేయమని, రూమ్స్‌లో చిన్న చిన్న రిపేర్లు ఉండటంవల్ల బాగు చేయటానికి, రూమ్ తాళాలు కావాలని, నోటీసు సర్వ్ చేయబడింది.

రూమ్ నంబర్ల ప్రకారం, కీస్, కీబోర్డుకి తగిలించి, అందరం బస్సు ఎక్కాం. థియరీ పరీక్షలయిపోవటం వల్ల, ఫ్రీగా ఉంది. అంతా సరదాగా, కేరింతల్కొడుతూ, రకరకాల శబ్దాలు చేస్తూ, మ్యూజిక్‌తో సహా మిమిక్రీ చేస్తూ, గ్రూప్ సింగింగ్‌లో లీనమైపోయారు.

"వార్డెన్‌కి కడుపు నొప్పి వచ్చిందట. అందువల్ల, ఆమె మాతోపాటు రావటం లేదని!" వచ్చి చెప్పింది.

మా సంతోషానికి అవధులు లేవు. వార్డెన్ కూడా లేకపోవటంతో, మా అల్లరికి ఎటువంటి ఆటంకం లేదు. మా అదృష్టానికి మేము పొంగిపోతూండగా, బస్సు బయలుదేరింది.

పిక్నిక్ నుంచి తిరిగి వచ్చేసరికి చాలా రాత్రయింది. బాగా అలసిపోయి ఉండడంతో, ఎవరి రూమ్‌లకు వాళ్ళు వెళ్ళి పడుకున్నాం. తెల్లవారింది.

మెస్‌లో కాఫీ తాగుతున్న ఒక్కొక్కరికి వార్డెన్ నుంచి పిలుపులు వచ్చాయి. ఒక్కొక్కరు పోయిన, వాళ్ళ వస్తువుల్ని వార్డెన్ నుంచి కలెక్టు చేసుకుంటున్నారు.

"ఆశ్చర్యం!"

"ఈ వస్తువుల్ని ఎవరు దొంగిలించారు?"

"వీటిని ఎక్కడ దాచారు?"

"సామూహికంగా, ఇవన్నీ ఎక్కడ దొరికాయి?"

"హాస్టల్‌లో పోయిన వస్తువులన్నీ పొల్లుపోకుండా చెంప పిన్ను దగ్గర నుంచి, బంగారు గొలుసు వరకు వార్డెన్ ఎలా తిరిగి సంపాదించగలిగింది?"

ఎంత మంది ఎన్నిసార్లు వివరాలడిగినా, చిరునవ్వుతో మా వార్డెన్—

"ముందు మీ వస్తువులు మీరు తీసుకోండి. అన్ని విషయాలు వివరంగా రాత్రి మీటింగులో చెప్తాను!" అని జవాబు చెప్పింది.

ఆ రాత్రి మీటింగు కోసం అందరం ఎదురు చూశాం. క్షణ క్షణానికి పెరుగుతున్న కుతూహలంతో, సాయంకాలం వరకు గడిపి, అసెంబ్లీ హాల్‌లో అందరం, అసెంబిల్ అయ్యాం.

వార్డెన్ బరువుగా, భారంగా ఒక కథ లాంటి కథను వినిపించింది. ఆకథ సారాంశం—

"నేను చెప్తున్న విషయాల్ని శ్రద్ధగా వినండి.

"సానుభూతితో ఆలోచించండి. ఈ మీటింగులో, నేను చెప్పిన విషయాల్ని ఈ హాస్టల్ గోడల మధ్యే మరచిపోయి, సంతోషంగా ఇళ్ళకు వెళ్ళండి—

"బెంగుళూరులో ఒక పెద్ద వ్యాపారవేత్త కూతురు మేరీ బ్లూ. వాళ్ళు చాలా సంపన్నులు. ఒక్కగానొక్క కూతురు కావటంతో, తలితండ్రులు ఆమెను గారాబంగా పెంచారు. ఆ అమ్మాయికి పదవ సంవత్సరం వచ్చేటప్పటికి, తల్లి మరణించింది. తండ్రి రెండవ పెళ్ళి చేసుకున్నాడు.

## స్త్రీలు - పురుషులు

ఆలోచనా రీతుల్లోనూ, స్వభావాలలోనూ స్త్రీలకి, పురుషులకి ఎంతో తేడా వుందని మన సత్వ శాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. ఆ 'ప్రత్యేకతలు' యివే:

1. ఒక వస్తువు గురించి కాని, విషయం గురించి కాని పూర్తి వివరాలు తెలుసుకునే ఆసక్తి స్త్రీలలో వుంటుంది. ఈ ఆసక్తి పురుషులలో చాలా తక్కువగా వుంటుంది.

2. స్త్రీల అభిప్రాయాలు ఊహలతో నిండి వుంటాయి. పురుషుల అభిప్రాయాలు వాస్తవికతతో కూడి వుంటాయి.

3. స్త్రీల మానసిక స్థితిని పురుషులు అర్థం చేసుకుంటారు. పురుషుల మానసిక స్థితి స్త్రీలకి తెలీదు.

4. పురుషులకన్నా స్త్రీలు సరికొత్త విషయాలలోనూ, అసాధారణమైన వాటిలోనూ ఎంతో ఆసక్తి చూపిస్తారు.

5. అత్యంత ఆధునికమైన సాంకేతిక విజ్ఞానంతో రూపొందించిన వస్తువులని కొనడానికి పురుషులు ఎంతో ఉత్సాహంతో వుంటారు. స్త్రీలు అలా కాదు.

6. ఒక షాప్‌కి వెళ్ళినప్పుడు ఏ వస్తువులను కొనాలో పురుషులు ముందుగానే నిర్ణయించుకుంటారు. స్త్రీలు షాప్‌లోకి అడుగు పెట్టాక లిస్ట్ పెంచుకుంటూ పోతారు. అనేక సందర్భాలలో అసలు కొనవలసినవి లిస్ట్ లోంచి జారిపోతాయి.

7. స్త్రీలు అన్ని విషయాలలోనూ భద్రతకి ప్రాధాన్యత యిస్తారు. పురుషులు తేలిగ్గా తీసి పారేసే విషయం యిది.

8. పనులు చేసుకోవడంలో తమ సామర్థ్యంలో పురుషులకి స్త్రీలకన్నా ఎక్కువ నమ్మకం వుంటుంది.

9. స్వంత వాహనాలు, ఆస్తులు వుంటే అధిక్యతకి చిహ్నమని పురుషులు భావిస్తారు. తమ ఆధిక్యతకి భర్తే కారణమని స్త్రీలు భావిస్తారు.

— ఎ. నైపుణ్య

అయినా, అమ్మాయికి ఏలోటూ చెయ్యలేదు.

కాని ఆ అమ్మాయికి, నచ్చిన వస్తువుల్ని తస్కరించి దాచుకునే గుణం అలవడింది.

స్కూల్లో, తోటి స్నేహితుల వస్తువులు దొంగిలించి ఇంట్లో, దాచేది. తన ఇంట్లో, వస్తువుల్ని సైతం, దొంగిలించి, తన గదిలో భద్రంగా దాచుకునేది.

అంటే ఆమె ఇంట్లోనే ఆమె దొంగతనం చేసేది.

తండ్రి, సామ, దాన, దండోపాయాల ద్వారా, కూతుర్ని మార్చాలని, చేసిన ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరయ్యాయి.

ఆమె ప్రవర్తనలో మార్పు లేదు!

అమ్మాయి, బాలా చలాకీగా, అందంగా ఉంటుంది.

ఆమెకు రకరకాల నగలున్నాయి. విలువైన చీరలున్నాయి. ఖరీదైన కార్లలో తిరిగే స్థోమతు ఉంది ఆ విషయం మనందరికీ తెలుసు.

ఏది కావాలని అడిగినా, క్షణంలో సమకూర్చి పెట్టే తండ్రి.

స్వంత తల్లి కంటె ఎక్కువగా, సానుభూతితో ఆదరించే పినతల్లి.

ఎన్ని వున్నా మేరీ బ్లూ, దొంగబుద్ధి మాత్రం మానలేదు!

వస్తువుల్ని సంగ్రహించి, దాచటంలో ఆమెకున్న నేర్పు అమోఘం!

ఆమె తండ్రి, ఆమెను, హాస్టల్‌లో పెట్టటానికి ముందు జంకాడు. కాని నలుగురిలో ఉంటే, మార్పు రావచ్చు ననే ఆశతో, కాలేజీ హాస్టల్‌లో జాయిన్ చేశాడు.

ఫలితం! హాస్టల్‌లో సంచలనం.

అప్పటికీ, మేరీ బ్లూ మీద నిఘా వేయటం జరిగింది!

అనుమానాన్ని ధృవ పరచు కోవటానికి-

వార్డెన్ రూమ్‌లో టేబుల్ మీద ఫారెన్ సెంట్ బాటిల్ మిలమిలలాడుతోంది!

రూమ్‌లో గాని, చుట్టు ప్రక్కలగాని ఎవరూ లేరు.

చిటికెలో సెంట్ బాటిల్ మేరీ బ్లూ జాకెట్‌లో, చోటు చేసుకుంది. స్టోర్ రూమ్‌లో నుంచి, పరిశీలిస్తున్న వార్డెన్, హాండెడ్‌గా ఆమెను పట్టుకోవాలను కుంది. కాని జంకి, ఏం చెయ్యాలో ఆలోచించ సాగింది. పరీక్షలు దగ్గర పడ్డాయి. ఆరోజు కూతుర్ని చూడటానికి కారులో ఆమె తండ్రి హాస్టల్‌కి వచ్చాడు.

అప్పుడు మేరీ బ్లూ కాలేజీలో ఉంది.

వార్డెన్, మేరీ బ్లూ తండ్రితో, జరిగిన విషయాన్ని వివరించింది.

ఆయన సిగ్గుతో తల వంచుకున్నాడు!

"పోయిన వస్తువులు దొంగిలించింది, తప్పకుండా మా అమ్మాయే అయి ఉంటుంది. దాంట్లో ఎటువంటి సందేహం లేదు. నలుగురిలో ఉంటే నయినా మారు తుందని ఆశ పడ్డాను. నా ఆశ అడియాశగానే మిగిలింది. నేను మా అమ్మాయి ప్రవర్తనకు సిగ్గుపడుతున్నాను. ఆమె తరపున నేను క్షమార్పణ చెప్పుకుంటున్నాను. కాని, మీరు ఈ విషయాన్ని ఆలోచించి టేకిల్ చేయండి. నలుగురిలో అల్లరైతే, మా అమ్మాయి అవమానం భరించలేక ఏమైనా చేస్తుందేమో!" నని కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు!

ఆయనకు భరోసా ఇచ్చి, చక్కటి ప్లాన్ ఆలోచించింది వార్డెన్. ఫలితంగా మేము పిక్నిక్‌కి వెళ్ళాం.

మేరీ బ్లూ తన రూంకీస్, కీ బోర్డులో పెట్టలేదు. కాని ఆమె గది తాళాలు, మారు మాళవు చెవితో తీసి ఆమె గదిలోని బెడ్డింగు, ట్రంకు వగైరాలను సోదా చేశారు.

పోయిన వస్తువులన్నీ ఆమె ట్రంకు లోను,

బెడ్డింగులోను దొరికాయి. ఆమెదెక, విచిత్రమైన మనస్తత్వం.

ఎక్కడికయినా వెలితే, ఏదో వస్తువు సంగ్రహిస్తే గాని తోచదట. ఆఖరుకి, ఆ వస్తువుల్ని సంగ్రహించి, దాచి తృప్తి పడుతుందట.

అంతా విన్నాక మా మనసుల్లో సానుభూతి వెల్లి విరిసింది. ఆఖరు హాస్టల్ మీటింగులో మేరీ బ్లూ, తప్ప అంతా ఉన్నాం. ఆ వెలితి మమ్మల్నెంతో బాధించింది.

“పాపం! ఆమె మాత్రం ఏం చేస్తుంది? అదో మానసిక రోగం - క్లెప్టోమేనియా అంటారు.”

* * *

తీరిగ్గా, కుర్చొని, ఆలోచిస్తున్న నా మదిలో మేరీ బ్లూ అందమైన రూపం, ఆలవోకగా మెదిలి, ఆమెను గురించి, ఆలోచించటం, మొదలు పెట్టాను. ఆమె విపరీత ప్రవర్తనకు కారణాలను వెదక చూశాను -

ఆమె తల్లిని అతి గాఢంగా ప్రేమించింది. ఆమె బ్రతికి ఉన్నప్పుడు తల్లి లాలనలో, అతి గారాబంగా పెరిగింది. ఆ తల్లి, విధివశాత్తు దూరమైంది. తల్లి లేదన్న నిజాన్ని ఆ చిన్నారి మనసు భరించలేక పోయేది.

తండ్రి వ్యాపార రీత్యా, ఎప్పుడూ, బిజీగా ఉండే వ్యక్తి, తల్లిలేని లోటును, అతను ఏరకంగాను పూర్చలేక పోయాడు. రెండవ పెళ్ళి చేసుకున్నాడు. సవతి తల్లి, ఎంత మంచిదయినా, ఆమెను దేవత లాంటి తన తల్లి స్థానంలో, ఊహించుకోలేక పోయింది, ఆ పసి మనసు.

తన కెవరూ లేరన్న నిసహాయస్థితి. ఏదో తెలియని ఒంటరితనం.

తన తల్లి బ్రతికి ఉంటే, తన కోసం తాపత్రయ పడేది. తనకేలోటూ రాకుండా అన్నీ సమకూర్చిపెట్టేది. కాని ఇప్పుడు తనకాతల్లిలేదు. ఆ లోటును, ఎవరూ భర్తీచేయలేరు.

విపరీతమైన మానసిక ఆందోళనకులోనైంది, బాల్యంలోనే ఆమె.

తనకు అమ్మలేదు! అందువల్ల తనకు కావల్సిన, వాటిని తనే సమకూర్చుకోవాలన్న తపనతో, వస్తువుల్నిదాచి, ఎవరికీ తెలియని ప్రదేశాల్లో భద్రపరుచుకునేది. సవతితల్లి, తండ్రి కలిసి, తనకేదో అన్యాయం చేస్తారన్న అనుమానం ఆమె అంతరాంతరాల్లో జీర్ణించుకుపోవటం వల్ల, ఆమె భయాందోళనలకులోనై, వస్తువుల్ని దాచు కుంటోంది. ఆమె చర్యలు, ఆమె ఇంటికే పరిమితమైతే, అంత ఇబ్బంది ఉండేది కాదు.

కాని ఆ నైజం, ఇతరుల వస్తువుల మీద వ్యక్తమయ్యే సరికి, దొంగలా ముద్రవేయించుకుంది.

“నిజంగా ఆమె దొంగా!”

“కాదు! ఎప్పటికీ కాదు”!

“మరేమిటి?”

సామాన్యులు సక్రమంగా అర్థంచేసుకోలేని, సైక లాజికల్ డిఫెక్టు మాత్రమే.

ఆమెకు భవిష్యత్తులో, మానసిక భద్రత లభిస్తే, క్రమంగా ఆమెలో మార్పురావచ్చు. తనకు అన్నీఉన్నా ఏదో లేదన్న భావన. ఏదో తక్కువయిందన్న తపనతో కనిపించిన మంచి వస్తువుల పట్ల ఆమెకు మక్కువ ఎక్కువై, దాన్ని స్వంతం చేసుకోవాలన్న ఆరాటం ఎక్కువై ఈ విపరీత ప్రవర్తనకు దారి తీసింది. ఆమెలో మార్పు రావడానికి సన్నిహితులే దోహదం చెయ్యాలి.







## మాతృత్వం - ప్రసూతి

### (సమస్యలూ-సలహాలు)

[రచన:డా॥ ఆలూరి విజయలక్ష్మి, ప్రచురణ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన్ భవన్, 4-1-453, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్ - 500 001; పేజీలు: 160: రూ. 22.00]

బిడ్డను కనడమనేది జీవశాస్త్ర రీత్యా ఒక సహజమైన చర్య అయినప్పటికీ గర్భవతిగా వున్నప్పుడు, ప్రసవ సమయం లోనూ శరీరంలో జరిగే అనేక మార్పుల వలన ఆరోగ్యం విషయంలో పెద్దగా తేడా వుండదు. అయినప్పటికీ స్త్రీలలో గర్భధారణ, ప్రసవం పట్ల భయం వుంటుంది. ఆ భయాన్ని తొలగించడానికి - గర్భధారణ జరిగాక శరీరంలో ఏ మార్పులు, ఎప్పుడు ఎందుకు జరుగుతాయో, ఏ బాధలు, ఏ ప్రమాదాలు రావడానికి అవకాశం వుందో, అవి రాకుండా నివారించడమెలాగో, అవి వస్తే ఎలా ఎదుర్కో వాలో... మొదలైన అంశాలన్నీ ఈ పుస్తకంలో సోదాహరణంగా, సవివరంగా పొందు పరచబడి వున్నాయి.

స్త్రీలు గర్భవతిగా వున్నప్పుడు వారిలో కలిగే భావవైరుధ్యాలు, సారూప్యాలూ, సందేహాలు, భ్రమలు నివృత్తి చేస్తూ, మాతృత్వంలోని ఆనందాన్ని అను భవించేలా తగిన సలహాలు సూచనలు గల ఈ పుస్తకం ప్రతి స్త్రీ తప్పనిసరిగా చదవ దగ్గది.

## సాహితీ సుగతుని స్వగతం

[రచన: డా.తిరుమల రామచంద్ర, ప్రచురణ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన్ భవన్, 4-1-435, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్ - 500 001. పేజీలు 320, వెల రూ. 45 రూ.లు]

వివిధ పత్రికల్లో డా.తిరుమల రామచంద్ర రాసిన వ్యాసాలలో కొన్నింటిని ఏర్చి కూర్చి 'సాహితీ సుగతుని స్వగతం' పేరిట ఒక సంపుటాన్ని వెలువరించారు. సాహిత్య సంగీతం, నాటక రచన, సంస్కృతి రంగాలలో కృషిని గూర్చి మన దేశానికే పరిమితంగాక వివిధ దేశాల విషయాలకు సంబంధించిన వ్యాసాలెన్నో ఇందులో చోటు చేసుకున్నాయి. ఏ మాత్రం సాహిత్యాభిరుచి కలవారికైనా ఎంతో ఆసక్తిని కలిగించే పరిశోధనాత్మక గ్రంథం ఇది. 1969, 1977 లలో వెలువడిన తొలి మలి ముద్రణలలో కొన్ని మార్పులు, చేర్పులు చేసి జనవరి, 1991 లో తృతీయ ముద్రణను వెలువరించారు.

## స్వీకారం

## విదూషి

### నాయని కృష్ణకుమారి సన్మాన సంచిక

దాదాపు నాలుగు దశాబ్దాలుగా తెలుగు భాషలో వివిధ వాఙ్మయ ప్రక్రియల్లో మౌలిక కృషి చేసిన నాయని కృష్ణకుమారిని, హృదయ భారతి, (సాహితీ, సాంస్కృతిక వేదిక) హైదరాబాదువారు డిసెంబర్, 1, 1990 న త్యాగరాజ గానసభలో సన్మానించారు. ఆ సందర్భంగా సన్మాన సంఘం వారు వెలువరించిన 'విదూషి' నాయని కృష్ణకుమారి సన్మాన సంచిక మా కార్యాలయానికి చేరింది. నాయని కృష్ణకుమారి జీవిత విశేషాలతో, పలువురు సాహితీ ప్రముఖుల వ్యాసాలతో వెలువడిన ఈ సంచికకు సంపాదకుడు ఆచార్య చేకూరి రామారావు. ఈ సన్మాన సంచికను పొంద గోరువారు 898/2, నాగార్జున సాగర్, హైదరాబాద్ - 500873 కి రాసి తెప్పించుకోవచ్చు.

### భావ విహంగాలు

విశ్వకవి రవీంద్రనాథ్ టాగూరు రచించిన 'స్ట్రేబర్డ్స్' (Stray Birds) కు తెలుగు అనువాదం ఈ 'భావ విహంగాలు'. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీలో పార్ట్‌టైం లెక్చరర్‌గా పని చేస్తున్న కల్లూరి శ్యామల దీనిని తెలుగులోకి అనువదించారు. 44 పేజీలు గల ఈ పుస్తకం వెల రూ. 6.00.

### రాణి రుద్రమదేవి

చరిత్ర ప్రసిద్ధి గాంచిన వీరవనిత, రాణి రుద్రమదేవి సాహసోపేతమైన జీవితం గురించి, ఆనాటి దేశకాల పరిస్థితులను, సంస్కృతీ సంప్రదాయాలను ఈనాటి బాలలు తెలుసుకుని స్ఫూర్తి పొందుతారనే విశ్వాసంతో, గుంటూరులోని శ్రీవేంకటేశ్వర బాల కుటీర విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు డా. సన్నపనేని మంగాదేవి ఈ పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకం వెల రూ. 8.00.

### కామ్రేడ్ భగత్‌సింగ్

భరతమాత పరదాస్య శృంఖలాలను తెంచాలని, సర్వజనులూ సుఖశాంతులతో సోషలిస్టు వ్యవస్థలో జీవించాలని కలలుగని తెల్లదొరలపై తిరుగుబాటు చేసి వీరమరణం పొందిన ఇరవైనాలుగేళ్ల విప్లవకారుడు భగత్‌సింగ్ జీవితచరిత్రను 'కామ్రేడ్ భగత్‌సింగ్' పేరుతో పుస్తకరూపంలో వెలువరించారు, రచయిత కె. ప్రతాప్‌రెడ్డి. ఈ పుస్తకం వెల: 20.00.

### శివకవుల రచనలు - సమాజం

తెలుగు విశ్వవిద్యాలయం 1989 - 90 సం॥కు ప్రాచీనాంధ్ర సాహిత్య విభాగం క్రింద శివకవుల రచనలు - సమాజం అనే అంశం మీద నిర్వహించిన పరిశోధక రచనల్లో ఉత్తమ రచనగా ఎంపికైన ఈ పుస్తకాన్ని రచించినవారు నడుంపల్లి శ్రీరామరాజు. శివకవుల పుట్టు పూర్వోత్తరాలు, పూర్వకాకతీయ యుగం సంగ్రహస్వరూపం, ఆనాటి సామాజిక స్వరూపం పైన శివకవుల రచన ద్వారా తెలియవచ్చే సామాజికాంశాల విశ్లేషణ, యిందులో చోటు చేసుకున్నాయి. ఈ పుస్తకం వెల రూ. 16.00.

**ఈ నాలుగు పుస్తకాల ప్రచురణకర్తలు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన్‌భవన్, 4 - 1 - 435, బ్యాంక్ స్ట్రీట్, హైద్రాబాద్ - 500001.**